


# కరపత్రం

SINCE 2014

బుధవారం నవంబర్ 20 2024 | సంపుటి :0 | సంచిక : 42 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు చేసిన హైకోర్టు

- తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది.



2 లో

## అధికారులు తప్పు చేసినా చర్యలు తీసుకుంటాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



2 లో

# కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: సీఎం రేవంత్



- హనుమకొండ: వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు.
- ఏడాది పాలన పూర్తి సందర్భంగా హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు.
- విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు.
- చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణ లో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు.
- గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని


2 లో

## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు..

# అపజయోత్సవాలు

### వరంగల్ వేదికగా సీఎం అందరికీ క్షమాపణలు చెప్పాలి మాజీ మంత్రి హరీశ్‌రావు

- కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు.
- అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు.
- సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు.

"ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ. 15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ. 12వేలు ఇవ్వనేలేదు.





## పెరుగుతున్న చలి తీవ్రత

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి.

2 లో

## ఎస్‌బీఐలో భారీ చోరీ

- వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు.

వివరాల్లోకి వెళ్తే..



2 లో

## కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు: ఎంపీ ఈటల

- కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.



2 లో

# రోజుకో చావుతో తెల్లవారుతోంది..

- రాజ్యహింసతో రాష్ట్రం తల్లడిల్లుతుంది
- ఎక్స్ వేదికగా కేటీఆర్ మండిపాటు



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు.

## ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!



2 లో

రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

# కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చారు. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు.

ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా? వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా? నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోంది.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయా? అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా? రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మీ మేనిఫెస్టో ఏమయ్యింది? మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా?రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైంది? రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారు?" అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

# అధికారులు తప్పు చేసినా చర్యలు తీసుకుంటాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి: అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. "అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది.అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం" అని కమిషనర్ వెల్లడించారు.

# చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు

**కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ**

**ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారాలు తగవని హెచ్చరిక**





మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు.కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు. వరంగల్ నగరంలో ఈరోజు ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఇందిరా మహిళ శక్తి పేరుతో మహిళలను అనేక రంగాల్లో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ , బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

# కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. "వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం" అని సీఎం ప్రకటించారు.

**ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా?**

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.



తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు.

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నాం: భట్టి**

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. "వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం" అని భట్టి తెలిపారు.

వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం,

## కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

**నేడు తిరోగమనంలో తెలంగాణ..**

"కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ, నేడు తిరోగమనం బాట పట్టింది. అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి. వద్దురో నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పాటలు పాడుకుంటున్న పరిస్థితి. పురుగుల్లేని భోజనం కోసం గురుకుల పిల్లలు, స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు, జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు, డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు, ఇళ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు, సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు , పింఛన్లు పెంచాలంటూ వృద్ధులు, బడిలో చదువుకునే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు అందర్నీ సక్సెస్ ఫుల్‌గా రోడ్ల మీదకు తెచ్చారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటే, పది నెలల పాలనలో నువ్వు అందరి కడుపు కొట్టావు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచావు" అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

మొదటిపేజీ తరువాయి

రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ఎస్‌బీఐలో భారీ చోరీ

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

## ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

మొదటిపేజీ తరువాయి

మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు చేసిన హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ



జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది.రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిర గాంధీ జయంతి.



**కరపత్రం మల్లాపూర్ నవంబర్ 19.**
మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిర గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిర గాంధీ దేశ ప్రధాని గా ఉన్నప్పుడు దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు, ముక్యంగా బడుగు,బలహీన,దళిత వర్గాల వారికి ఆమె చేసిన సేవలు అలాగే,ఒక ఉక్కు మహిళగా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా చేయడం,అలాగే “గరీబ్ హటావో” అనే నినాదం తో అనేక ఆర్థిక సంస్కరణలు చేసినఇందిరా గాంధీ మరియు ఆమె దేశం కోసం చేసిన త్యాగాలు ఎంతో స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి జీవన్ రెడ్డి గజ్జి గంగారెడ్డి కిసాన్సెల్ పట్టణ అధ్యక్షులు గోపిడి రాజాశేఖర్ రెడ్డి మరిపెల్లి మల్లయ్య కోటగిరి ఆనందగౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**కరపత్రం మల్లాపూర్ నవంబర్ 19.**
మల్లాపూర్ మండలం కి సంబందించిన కల్యాణలక్ష్మి మరియు షాదీముబారక్ చెక్కులను స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పంపిణి చేశారు (7608816),డెబ్భై ఆరు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు విలువ గల చెక్కులను డెబ్భై ఆరు మంది లబ్ధిదారులకు అందించారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఎందరో ఆడబిడ్డల కళ్యాణనికి చేయూత ఇస్తుంది అన్నారు వారి వెంట తహసీల్దార్ లకావత్ వీరసింగ్ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బండి లింగస్వామి గౌడ్ డీలర్ మల్లయ్య ఉయ్యాలా లక్ష్మణ్ మండల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు




**కరపత్రం ఎండపల్లి నవంబర్ 19,**
ఎండపల్లి మండల కేంద్రంలో మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబీ హఠావో, అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు. అలాగే ఝాన్సీ లక్ష్మీబాయి భారతీయ నారీ శక్తికి నిలువెత్తు నిదర్శనం అని 1857 లో ఆంగ్లేయుల పాలనను ఎదురించి వారిపై పోరాడి నిలిచిన ధీరవనిత ఝాన్సీరాణి లక్ష్మీబాయి అని. మొదటి స్వతంత్ర సంగ్రామం లో ప్రముఖ పాత్ర వహించిందని, లక్ష్మీబాయి భారతదేశంలోని గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరిగా కూడా పరిగణించబడుతుందని, ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక అని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నగేష్, తిరుపతి, రవి, చందు, కిరణ్ రాజేందర్,మహేష్, భాస్కర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## “ఖని “లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**కరపత్రం రామగుండం నవంబర్, 19:**
భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో ‘ఎన్ ఎస్ యూ ఐ ‘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయరాజ్ ఆధ్వర్యంలో భారతదేశపు ఉక్కు మహిళా మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరపాలక మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనువాస్ లు హాజరయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ మహిళా శక్తికి,ధైర్యసాహసాలకు ప్రతీక ఇందిరా గాంధీ అని అన్నారు దొరతనం, జామీందారీ వ్యవస్థను అంతంచేసిన ధీశాలి , హరిత విప్లవంతో పంటల ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ , గరీభీ హటావో నినాదం తో పేదరికాన్ని, అసమానతల్ని తగ్గించిన మహానేత బ్యాంకింగ్ వ్యవస్థ ను జాతీయం చేసి అలీన విధానమే కాదు అణుబాంబు పరీక్షనూ చేపట్టిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ దేశ ప్రగతికీ కృషి చేస్తామనరు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరుకున్న స్నేహితులు







**కరపత్రం ప్రతినిధి, ముషీరాబాద్**

నిన్న హైద్రాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద గల అశోక్ నగర్ లో ప్రముఖ వ్యాపారి శ్రీ కొందూరి మహేష్ ఆధ్వర్యంలో చిన్న నాటి మిత్రుల కలయిక జరిగింది. 60 సంవత్సరముల వయస్సు దాటిన మిత్రులందరూ కలిసి “అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని” ఒక వేడుకగా జరుపుకున్నారు. ఈ రోజు మనందరి జీవితాలకు బలం, కరుణను మరియు పరస్పర మద్దతునిచ్చే స్నేహితుల కలయిక ఇది, ఈ కాలాన్ని నిలిపివేసే ఆనంద క్షణాలను అనుభవించడానికి, మన కృషిని వెల్లడించడానికి, ఆదరించడానికి, వేడుక జరుపుకోవడానికి ఈ సమావేశం జరగడం సంతోషంగా ఉందని మహేష్ అన్నారు. ఈ రోజు క్యాలెండర్‌లో సాధారణ తేదీ మాత్రమే కాదు, మగవాళ్ళందరూ పరస్పరం అభినందించుకోవడానికి, విలువైన జీవిత అనుభవాలను పంచుకోవడానికి

ఈ కలయిక హృదయపూర్వక రిమైండర్ అని అన్నారు. తండ్రిగా, సోదరుడుగా, భర్తగా, ప్రియుడుగా మరియు స్నేహితుడిగా వివిధ పాత్రలు పోషించే పురుషులందరూ భార్యా పిల్లల జీవితాల్లో ఒక స్తంభంలా, అండగా నిలబడి కుటుంబ జీవితాలను మెరుగుపరుస్తారని సమావేశంలో పాల్గొన్న మహీంద్రా అండ్ మహీంద్రా రిటైర్డ్ మార్కెటింగ్ అడ్వైజర్ శ్రీ నల్ల శేఖర్ అన్నారు. అయితే, సమాజం గురించి మాట్లాడే వారు ఒక్కసారి పురుషుల గురించి ఆలోచించాలని శ్రీ పిట్ట శంకర్ అన్నారు. మగవాడు ఎలాంటి గుర్తింపు కోరుకోని త్యాగధనుడని, ఎవ్వరూ మగవారిని బాధించకూడదని శంకర్ అన్నారు. బాధ కలిగితే ఇల్లాలు కన్నీరు కారుస్తుందని, కాని సమస్యలన్నీ తన భుజాలపై మోసే ఇంటి యజమాని మగవాడు హృదయవేదనతో మౌనంగా అన్నీ భరిస్తాడని రిటైర్డ్ బ్యాంక్ ఏజిఎం శ్రీ చిలకమర్తి రమణ మూర్తి అన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలకు ఎదురెల్లి గెలవాలని, వ్యక్తిగత సవాళ్లను అధిగమించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని రిటైర్డ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ నాంపల్లి మారుతి అన్నారు. ప్రతి వ్యక్తి కి విద్య ఒక భూషణమని, చదువుతో జీవితానికి వెలుగు బాటలు పరచుకోవాలని, పిల్లలకు ఇచ్చే నిజమైన సంపద విద్యయేనని రిటైర్డ్ హెడ్ మాస్టర్ శ్రీ బెజ్జారపు వేణుగోపాల్ అన్నారు. అందరికీ ఆరోగ్యమే మహా భాగ్యమని, వృద్ధాప్యంలో మరింత శ్రద్ధ అవసరమని ఫార్మాసిస్ట్ శ్రీ రుద్ర రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మనిషి జీవితానికి భద్రతను ఇచ్చేది ధనం అని, కుటుంబ గమనానికి ఆర్థిక ప్రణాళిక, పొదుపు ముఖ్యమని శ్రీ కట్కం రాజేశ్వర్ అన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ తుంగూరి లక్ష్మీనారాయణ సమావేశంలో సరస భాష్యంతో మిత్రులను కవ్వించారు. సృష్టికి మూలం జగన్మాత లాంటి స్త్రీ అని,ఆ సృష్టిని పాలించేది విష్ణువు లాంటి పురుషుడని, ఆ భాధ్యత మోసే పురుషుల ప్రాముఖ్యాన్ని తెలియజేసేది ఈ రోజు అని శివప్రసాద్ అన్నారు. జీవితం ఒక శృంగార గీతమని, దాన్ని మధురమైన యుగళ గీతంగా పాడుకోవాలని, అనుభవాలను అందమైన ఫోటోగా మలచుకొని హృదయ ఫలకంపై అలంకరించుకోవాలని శ్రీ శికారి రాజ్ మోహన్ అన్నారు. ఎన్ని సంపదలున్నా ఆధ్యాత్మిక సంపద అన్నింటికంటే గొప్పదని, మనః శాంతికి మించిన ధనం లేదని గురూజీ శ్రీ సదుల లక్ష్మీపతి అన్నారు. జీవితం ఒక చక్రం అని, నిరంతరం ఆ చక్రం తిరుగుతూనే ఉండాలని, ఆ భ్రమణం ఆగకూడదని శ్రీ సదుబత్తుల ఉపేందర్ అన్నారు. మిత్రులు కలిసి జూనియర్ కాలేజ్ లో 1978 సం.లో వేసిన నాటకం యొక్క ఫోటోను చూసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు 25 మంది పాల్గొన్న మిత్రుల సమావేశంలో ఒకరికొకరు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుకున్నారు. ఈ సమావేశంలో వనతడుపుల అశోక్,అందె ప్రసాద్ తో పాటు ఇతర మిత్రులు కలిసి అంతర్జాతీయ మిత్రుల దినోత్సవాన్ని జరుపుకొని ఆనందాన్ని పంచుకున్నారు. చిన్ననాటి నుండి కలిసి మెలిసి పెరిగి తమకు దూరమైన, మరణించిన మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆటపాటలతో ఆనందంగా జరిగిన ఈ సమావేశం శ్రీ జక్కని విశ్వంభర్ గారి కృతజ్ఞతలతో ముగిసింది.

## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిమ్మ చీకట్లను పారద్రోలెందుకు వీధిలైట్లు ఏర్పాటు

**– ఆర్ ఎఫ్ సి ఎల్ తరపున 340 వీధిలైట్లను మున్సిపల్ అధికారులకు అందజేత**

**కరపత్రం రామగుండం నవంబర్, 19:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమైన రహదారులలో వీధి లైట్లు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి వీధిలైట్లు కావాలని కోరగా మంగళవారం ఉదయం ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సీజీఎం ఉదయ్ రాజ్ హన్స, హెచ్ఆర్ అధికారి ఉదయ్ దాదాపుగా 11 లక్షల 55 వేల విలువగల 340 వీధిలైట్లను (90వాట్స్) స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం దందాలకు దోపిడీలకు అరాచకాలకు మాత్రమే పని చేస్తూ పరిపాలన చేయడం వల్ల విజ్ఞులైన రామగుండం ప్రజలు వారిని చిత్తుచిత్తుగా ఓడించడం జరిగింది రామగుండం ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజా పాలన కొనసాగిస్తూ ప్రజా అవసరాలకై పాటుపడుతూ,ఇక్కడి స్థానిక పరిశ్రమల డిఎంఎఫ్టి సిఎస్ఆర్ తదితర నిధులను వారి బాధ్యతగా నియోజకవర్గానికి అందించాలని, అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పదేపదే వారికి సూచించగా గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యం దాదాపుగా 5 లక్షల విలువచేసే వీధిలైట్లను అందించడంతోపాటు మళ్ళీ దాదాపుగా 11 లక్షల 55వేల రూపాయల విలువగల 340 వీధిలైట్లను అందించి ఈ ప్రాంత అభివృద్ధికి వారు సహకరిస్తున్న తీరుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఎన్టిపిసి ఏ టైప్ గేట్ నుండి గౌతమ్ నగర్ సెంటర్ వరకు వీధిలైట్లు లేక ఎంతోమంది

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




**కరపత్రం న్యూస్ గన్నేరువరం: నవంబర్ 19**
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవి , బుర్ర శ్రీకాంత్ గౌడ్, పాకాల పరశురాం, రాపోల్ నవీన్, మంగరాపు అనిల్, సతీష్ రెడ్డి, బుర్ర మల్లేశం గౌడ్, కొంకటి జయప్రకాష్ , మీసం రాములు, రాపోలు హరీష్ , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కరపత్రం న్యూస్ గన్నేరువరం: నవంబర్ 19**
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి అనిల్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవి , బుర్ర శ్రీకాంత్ గౌడ్, పాకాల పరశురాం, రాపోల్ నవీన్, మంగరాపు అనిల్, సతీష్ రెడ్డి, బుర్ర మల్లేశం గౌడ్, కొంకటి జయప్రకాష్ , మీసం రాములు, రాపోలు హరీష్ , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండ VD 12 లో హీరోయిన్ గా యంగ్ బ్యూటీ.. ?






టాలీవుడ్ రౌడీ విజయ్ దేవరకొండ VD 12 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకి నేషనల్ అవార్డు విన్నర్, డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా ప్రముఖ సినీ నిర్మాత నాగవంశీ సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నాడు. సెమీ పీరియాడిక్ డ్రామా బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ మరోసారి పవర్ఫుల్ రోల్ లో కంపించనున్నాడు. ఇటీవలే శ్రీలంకలో షూటింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. అయితే ఇప్పటికే ఈ సినిమా దాదాపుగా 60% శాతం షూటింగ్ పూర్తి చేసుకున్నప్పటికే విజయ్ కి జోడీగా నటించే హీరోయిన్ ఎవరనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది. టాలీవుడ్ సినీ వర్గాల సమాచారం ప్రకారం VD 12 లో విజయ్ కి జోడీగా ఉప్పెన మూవీ ఫేమ్, యంగ్ బ్యూటీఫుల్ హీరోయిన్ కృతి శెట్టిని కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో నేషనల్ క్రష్ రష్మిక మందాన ని హీరోయిన్ గా సెలెక్ట్ చేసినప్పటికీ ప్రస్తుతం రష్మిక ఇతర సినిమాలతో బిజీగా ఉండటంతో డేట్స్ కుదరడం లేదట. దీంతో ఈ ఆఫర్ కృతి శెట్టి ని వరించినట్లు తెలుస్తోంది. అయితే కృతి శెట్టి ఉప్పెన తర్వాత రామ్ పోతినేని, నితిన్, నాగచైతన్య, తదితర స్టార్ హీరోలతో నటించినప్పటికే సరైన హిట్ పడలేదు. దీంతో టాలీవుడ్ లో ఆఫర్లు కరువయ్యాయి. మరి విజయ్ సినిమాతో మళ్ళీ కంబ్యాక్ ఇస్తుందేమో చూడాలి.ఇక విజయ్ దేవరకొండ కూడా ఆమధ్య నటించిన లైగర్, ఫ్యామిలీ స్టార్ తదితర చిత్రాలతో ప్రేక్షకులను పెద్దగా అలరించలేకపోయాడు. దీంతో VD 12 హిట్ కొట్టాలని తీవ్రంగా శ్రమిస్తున్నాడు.


# అప్పటి నుంచే సినిమాపై ఇష్టం

“అన్ని రకాల వాణిజ్యాంశాలతో మిళితమై ఉన్న ఆధ్యాత్మిక థ్రిల్లర్ ‘దేవకీ నందన వాసుదేవ’. సినిమా ఆద్యంతం థ్రిల్ పంచుతుంది” అంది మానస వారణాసి. అశోక్ గల్లా హీరోగా నటిస్తున్న రెండో చిత్రమిది. ప్రశాంత్ వర్మ కథతో అర్జున్ జంధ్యాల తెరకెక్కించారు. ఈ సినిమాతోనే వెండితెరపై తొలి అడుగు వేయనుందీ తెలుగమ్మాయి మానస . ఈ చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆమె సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది.“ఈ చిత్ర కథేంటన్నది ట్రైలర్‌తోనే అందరికీ అర్థమై ఉంటుంది. నా పాత్ర విషయానికొస్తే.. నేనిందులో సత్యభామగా కనిపిస్తా. ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంతో నిలబడే అమ్మాయి తను. అందరికీ నచ్చేలా ఉంటుంది. కథలో చాలా ప్రాధాన్యమున్న పాత్రిది. నా పాత్రలో ఆశ్చర్యపరిచే కోణం కూడా ఉంది. అదేంటన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. వ్యక్తిగతంగా నాకెంతో నచ్చిన పాత్రిది. ఓ తొలి నటిగా నాకిలాంటి కథ, పాత్ర దొరకడం చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సత్యభామ పాత్ర నాకెప్పటికీ గుర్తుండిపోతుంది”. “ఏ నటికైనా తొలి సినిమా సవాల్‌గానే ఉంటుంది.సెట్స్‌లో వాడే పదాలు, సినిమా లాంగ్వేజ్ అన్నింటినీ అప్పటికప్పుడు నేర్చుకోవాలి. దీంట్లో సత్యభామ పల్లెటూరి అమ్మాయి. నాది ఆ నేపథ్యం కాదు. కాబట్టి ఆ బాడీ లాంగ్వేజ్‌ను,విజయనగరం యాసను ఒంటపట్టించుకోవడం సవాల్‌గా అనిపించింది. కానీ, ఈ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదించా. అశోక్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్నిచ్చింది. సెట్స్‌లో ఆయన మహేశ్‌బాబు దగ్గర నేర్చుకున్న విషయాల్ని చెప్పేవారు”. “నేను పుట్టింది హైదరాబాద్‌లోనే. ఇక్కడే ఇంజనీరింగ్ పూర్తి చేశా. కానీ, దానికి ముందు టెన్త్ క్లాస్ వరకు మలేసియాలో చదువుకున్నా. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని టైటిల్ గెలిచా. ఆ తర్వాత మన దేశం తరపున మిస్ వరల్డ్ పోటీల్లోనూ పాల్గొన్నా. ఆ తర్వాత ఉద్యోగం చేయాలా? ఈ రంగంలోనే కొనసాగాలా? అని ఆలోచిస్తున్నప్పుడు మూవీ వర్క్ షాప్‌కు వెళ్లా. అప్పుడే సినిమాపై ఇష్టం ఏర్పడింది. ఆ తర్వాత కొన్ని చిత్రాలకు ఆడిషన్స్ ఇచ్చా. ఈ క్రమంలోనే ఈ సినిమాలో అవకాశం దొరికింది. రొమాన్స్, కామెడీ, మిస్టరీ థ్రిల్లర్ నాకిష్టమైన జానర్స్. కథ బాగుంటే ఏ జానర్‌లో చేయడానికైనా సిద్ధమే. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్‌లో ‘కపుల్ ఫ్రెండ్లీ’ అనే సినిమా చేస్తున్నా



# ‘బాఘీ 4’లో భిన్నంగా టైగర్ అవతారం

సినిమాల్లో కళ్లు చెదిరే యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రేక్షకులను అదరగొడతారు బాలీవుడ్ కథానాయకుడు టైగర్ ష్రాఫ్. ఈయన చేసిన ఆ యాక్షన్ సన్నివేశాలే ‘బాఘీ’ చిత్రాల్ని బాక్సాఫీసు దగ్గర బ్లాక్‌బస్టర్ బొమ్మ అనిపించుకునేలా చేశాయి. నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా రూపొందించిన ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే మూడు భాగాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిందులో ‘బాఘీ 4’ రాబోతుంది. ‘భీమా’తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు ఎ.హర్ష దీన్ని తెరకెక్కిస్తున్నారు. సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ... సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. “ఓ రక్తపాత మిషన్.. కానీ ఈసారి ఆయన మునుపటిలా రావడం లేద”నే వ్యాఖ్యను జోడించింది. ఈ పోస్టర్‌లో మునుపెన్నడూ చూడని భిన్నమైన అవతారంలో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచుతున్నారు టైగర్. రాబోయే ఈ చిత్రాన్ని రెండింతల యాక్షన్‌తో, థ్రిల్లింగ్ సన్నివేశాలతో తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది సెప్టెంబరు 5న విడుదల కానుందీ సినిమా.



# నాకు పనులు ఉన్నాయి.. విచారణకు తర్వాత వస్తా



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసుల విచారణకు డుమ్మా కొట్టారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో నేడు ఆయన విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, ఉదయం పది గంటల ప్రాంతంలో తాను విచారణకు రాలేనంటూ ఆర్జీవీ పోలీసులకు మెసేజ్ పంపించారు.. తనపై నమోదైన కేసులో విచారణకు పోలీసులకు సహకరిస్తానని ఆర్జీవీ చెప్పారు. అయితే, తన వ్యక్తిగత పనుల కోసం నాలుగు రోజుల సమయం కావాలని కోరారు. ఆ తర్వాత తప్పకుండా విచారణకు వస్తానని ఆర్జీవీ తన మెసేజ్ లో పేర్కొన్నట్లు అధికార వర్గాల సమాచారం.వ్యూహం మూవీ రిలీజ్ సమయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా సోషల్ మీడియాలో వారి ఫొటోలను మార్ఫింగ్ చేసిన పోస్టులకు సంబంధించి ఆర్జీవీపై ఒంగోలు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి విచారణకు రమ్మంటూ నోటీసులు కూడా జారీ చేశారు. నవంబర్ 19న ఉదయం 11 గంటలకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆర్జీవీని విచారించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. అయితే, వ్యక్తిగత పనులు ఉండడంతో విచారణకు హాజరుకాలేక పోతున్నానంటూ ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆర్జీవీ పోలీసులకు సమాచారం అందించారు.

# ‘స్పిరిట్’లో మూడు కొత్త లుక్స్‌లో ప్రభాస్..?

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో రూపొందనున్న పాన్ ఇండియా చిత్రం ‘స్పిరిట్’. భూషణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా డిసెంబరు నెలాఖరున ప్రారంభం కానుంది. దీంట్లో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన లుక్ ఇప్పటికే ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఇందులో ‘యానిమల్’లోని రణ్‌బీర్ పాత్ర తరహాలో మరో రెండు కొత్త లుక్స్‌లోనూ అలరించే అవకాశమున్నట్లు సమాచారం . వచ్చే నెలలో సినిమాని లాంఛనంగా ప్రారంభించి... జనవరి నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలు పెట్టనున్నట్లు తెలిసింది. అక్కడి నుంచి ఆరు నెలల్లోనే సినిమాని పూర్తి చేయనున్నట్లు చిత్ర నిర్మాత ఇటీవల వెల్లడించారు . దీన్ని బట్టి ఇది వచ్చే ఏడాదిలోనే తెరపైకి వచ్చే అవకాశమున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

